క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మదనపల్లె సిటీ: స్థానిక కదిరిరోడ్డులోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీలో ఆదివారం ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. వెల్ విషర్స్ ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరంలో సప్తగిరి ఆస్పత్రి ఆధ్వర్యంలో గుండె, న్యూరో, కిడ్నీ, క్యాన్సర్,అర్థోపెడిక్ లకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 120 మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వెల్‌విషర్స్ వ్యవస్థాపకులు గిరీష్, సభ్యులు సురేంద్ర, అరుణ్, కుమార్ హరి తదితరులు పాల్గొన్నారు.

నేడు చంద్రాకాలనీలో అంబలం పూజ

మదనపల్లె సిటీ: స్థానిక చంద్రాకాలనీలోని న్యూబైపాస్‌రోడ్డులో సోమవారం అయ్యప్పస్వామి అంబలం పూజ నిర్వహించనున్నట్లు గురుస్వామి జీవీ వెంకటేష్‌స్వామి తెలిపారు. అయ్యప్పస్వామి ఆలయ శాశ్వతపూజారి రమణరావు ఆధ్వర్యంలో పూజలు జరుగుతాయన్నారు. మాలాధారులు అంబలం పూజకు హాజరు కావాలని కోరారు.

ఎమ్మెల్యే పరామర్శ

వాల్మీకిపురం : మండలంలోని జమళ్లపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు రెడ్డెప్పరెడ్డి (85) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జమళ్లపల్లెకు చేరుకుని రెడ్డెప్పరెడ్డి మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పీటీసీ చింతల శివానందరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, సత్య, రామకృష్ణ, లవకుమార్, చంద్రమోహన్, చంద్రశేఖర్‌రెడ్డి, వై. రామచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, యల్లారెడ్డి ఉన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

కలికిరి: మండలంలోని మునెళ్ళపల్లి, టి.సంద్రావారిపల్లి గ్రామ పంచాయతీల్లో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మూరేవాండ్లపల్లి, రామాపురం, మునెళ్ళపల్లి, టి.సంద్రావారిపల్లి గ్రామంలోని కందుకూరివాండ్లపల్లిలో ఎమ్మెల్యే ఇంటింటికి పర్యటించి సమస్యలపై విచారిస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గాయపడిన వ్యక్తి మృతి


మృతి చెందిన ఫయాజ్

పెద్దతిప్పసముద్రం: మండలంలోని కందుకూరు పంచాయతీ అగ్రహారం వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫయాజ్ (26) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్ఐ రవీంద్రబాబు కథనం మేరకు ములకలచెరువుకు చెందిన ఫయాజ్ ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపనీలో పని చేస్తూ విధుల్లో భాగంగా శనివారం కర్నాటక రాష్ట్రం చేలూరు నుంచి ములకలచెరువుకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా అగ్రహారం వద్ద వాహనం బోల్తా పడి తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు.

నేడు బూచిపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

పెద్దతిప్పసముద్రం: ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సోమవారం మండలంలోని బూచిపల్లికి విచ్చేయనున్నారు. స్థానికంగా వెలసిన చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యే బూచిపల్లి, సంపతికోట గ్రామాల వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

మాజీ సర్పంచ్ గంగయ్య మృతి



పీలేరు రూరల్ : మండలంలోని గూడరేవుపల్లె కస్బాకు చెందిన మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లం గంగయ్య (75) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. గతంలో సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాగే వైఎస్సార్‌సీపీలో క్రియాశీలకంగా పనిచేశారు. ఆదివారం సాయంత్రం ఆయన మృతి చెందడంతో సమాచారం అందుకున్న పార్టీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి తోపాటు పలువురు నాయకులు గంగయ్య మృతదేహానికి నివాళులర్పించారు.

బాలరాముడికి ప్రత్యేక పూజలు

మదనపల్లె సిటీ: స్థానిక బీటీ కాలేజీ మైదానం వద్దనున్న వరాల ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం బాలరాముడి విగ్రహానికి ప్రత్యేకంగా పూజలు చేశారు. అయోధ్యలో ప్రతిష్ఠించనున్న బాలరాముడి విగ్రహం మదనపల్లెకు చేరుకుంది. భక్తులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

- ప్రజల జీవితాలను మార్చిన ఘనత జగన్‌దే
- రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలి
- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి


కొండతూర్పు గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

కురబలకోట: జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. ప్రజల జీవితాలను మార్చిన ఘనత జగన్‌దేనని ఆయన్ను మరోసారి సీఎంను చేయడానికి రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కోరారు. ఆదివారం సాయంత్రం ఆయన ఆంధ్రాకు జగనే ఎందుకు సీఎం కావాలి కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండతూర్పు గ్రామాల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజక వర్గాన్ని అభివృద్ధి కోటగా మార్చామన్నారు. మారుమూల గ్రామాలకు కూడా తారు రోడ్లు వేశామన్నారు. మరో వైపు కరువు పరారైందన్నారు. పాడి పంటలతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. వివిధ సంక్షేమ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ప్రజలతో పాటు ప్రతి నాయకుడు, కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారన్నారు. పాలనలో సీఎం జగనన్న అనేక సంస్కరణలు తీసుకు వచ్చారన్నారు. ఇంటింటా సంక్షేమ పథకాల పంట పండించాడన్నారు. పథకాల అమలులో దేశంలోనే రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. వీటిని గుర్తుపెట్టుకుని రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. సురేంద్రనాథ్, బైసాని చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీటీసీ ఎం. ఆనందరెడ్డి, అమరనాథరెడ్డి, ఆర్సీ ఈశ్వర్ రెడ్డి, మాధవి, అశోక్ రెడ్డి,శంకర్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో భద్రతా చర్యలు చేపట్టండి


బ్యాంకు మేనేజర్లతో మాట్లాడుతున్న సీఐ సురేష్‌కుమార్, ఎస్ఐ దిలీప్‌కుమార్

గుర్రంకొండ: బ్యాంకుల పరిధిలో తగు భద్రతా చర్యలు చేపట్టాలని వాల్మీకిపురం సీఐ సురేష్ కుమార్, గుర్రంకొండ ఎస్ఐ దిలీప్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్లో మండల పరిధిలో బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి బ్యాంకు మేనేజర్ ఆడిట్ రిపోర్టు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. బ్యాంకుల చుట్టుపక్కల, లోపల మరియు పరిసరాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సేఫ్‌రూమ్ అలారమ్ ప్రతిరోజు తనిఖీ చేసుకోవాలన్నారు. సెక్యూరిటీ గార్డుల ఆయుధాల ఫిట్నెస్ సర్టిఫికెట్ తమకు సమర్పించాలన్నారు. ఎటీఎంల వద్ద ఆయా బ్యాంకులకు చెందిన వారు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోని అక్కడ కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవాలన్నారు. ప్రతి బ్యాంకు ముందు అటెన్షన్, డైవర్షన్‌కు సంబంధించిన నేరస్తుల ఫొటోలను ప్రదర్శించాలన్నారు. సైబర్‌క్రైమ్‌కు సంబంధించి అప్రమత్తమైన విషయాలను తెలియజేసేలా పోస్టర్లు బ్యాంకుల వద్ద ఉంచాలన్నారు. బ్యాంకు సిబ్బంది ఎవరైనా నగదు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పనిసరిగా పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు. బ్యాంకుల్లో పనిచేసే అప్రైజర్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బ్యాంకుల్లో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల బయోడేటా తెలుసుకోవాలన్నారు. నేరస్తులు బ్యాంకుల్లో నగలు తాకట్టు పెట్టే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో అన్నిబ్యాంకుల మేనేజర్లు,ఏఎస్ఐ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

వన్నెకుల క్షత్రియులు అభివృద్ధి చెందాలి


ఐక్యత చాటుతున్న వన్నెకుల క్షత్రియ సంఘం నాయకులు

పీలేరు : వన్నెకుల క్షత్రియులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆ సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా సభ్యులు వేలు, అన్నామలై, ఉమాపతి అన్నారు. ఆదివారం శ్రీరామకృష్ణ ఆశ్రమంలో పీలేరు వన్నెకుల క్షత్రియ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగానూ, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని తెలిపారు. పీలేరులో వన్నెకుల క్షత్రియ సామాజిక వర్గానికి భవనం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, మునిరామయ్య, కోశాధికారి నారాయణ, సుబ్రమణ్యం, శంకర్‌రెడ్డి, శేఖర్, వెంకటరమణ పాల్గొన్నారు.

జిల్లా బీసీసెల్ జాయింట్ సెక్రటరీగా బాలాజి



రామసముద్రం: వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా మండలంలోని పురాండ్లపల్లె గ్రామానికి చెందిన టి.బాలాజి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా అధ్యక్షుడు నుంచి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ శక్తివంచన లేకుండ బీసీల అభివృద్ధి, పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లెలో మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాను కలసి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట


విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసిన దృశ్యం

పెద్దతిప్పసముద్రం: మండలంలోని మల్లెల పంచాయతీ పెద్దమేకలవారిపల్లిలో వెలసిన కోదండ రామస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన, పంచామృతాభిషేకం, గోదర్శనం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. గ్రామంలోని మహిళలు ఆలయం ఎదుట ఎమ్మెల్యేకు హారతులు పట్టారు. అనంతరం గ్రామస్థులతో ఎమ్మెల్యే మమేకమై ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, నాయకులు మహమూద్, డ్రిప్ రమణ, చెన్నకేశవరెడ్డి, ఏకేఆర్, వెంకట్, ఆనందరెడ్డి, సుబ్బిరెడ్డి, నవీన్, ఈశ్వర్‌రెడ్డి, ప్రదీప్, సాదిక్, నారాయణరెడ్డి, ఉత్తన్న, రవికుమార్, దండు శీనా తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లు ఐక్యతతో మెలగాలి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


పెన్షనర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం : పెన్షనర్లు ఐక్యతతో మెలగాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం పెన్షనర్లు తమ శేష జీవితంగా సుఖ సంతోషాలతో, ఆరోగ్యవంతంగా గడపాలని ఆకాంక్షించారు. పెన్షనర్లు అందరూ ఐక్యమత్యంతో ఉన్నప్పుడే సులభతరంగా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అనారోగ్యంతో బాధపడే పెన్షనర్లు సులభతరంగా ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య పరీక్షలు చేపించుకోవడానికి ప్రత్యేక సౌకర్యం కల్పిస్తామన్నారు. వాల్మీకిపురం పెన్షనర్ల సంఘం భవనానికి అవసరైన స్థలం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 80 ఏళ్లు వయస్సు పైబడిన 20 మంది విశ్రాంత ఉద్యోగులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీళ్ల భాస్కర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌కలీమ్, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి నారాయణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, గౌరవాధ్యక్షులు బి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యనే మురుగు నీటి నిల్వలు


పాళెం వీధిలో పేరుకుపోయిన మురుగునీరు

గుర్రంకొండ: మండల కేంద్రమైన గుర్రంకొండ మేజర్ పంచాయతీలోని పెద్దపాళెం వీధి పరిసరాల్లో ఇళ్ల మధ్యనే మురుగు నీటి నిల్వలు పేరుకుపోయాయి. దీంతో ప్రజలు రోగాలు, జ్వరాల బారిన పడుతున్నారు. స్థానిక పెద్దపాళెం వీధి, దళితవాడల మధ్యలోని ఇళ్లకు సరైన మరుగునీటి కాలువల సౌకర్యం లేదు. ఏళ్లు గడుస్తున్నా ఇక్కడ మురుగు నీటి కాల్వలు నిర్మించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈనేపథ్యంలో ఇళ్లలోని మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేక ఇళ్ల మధ్యలో, వీధి మధ్యలో నిల్వలుగా పేరుకుపోయాయి. రోజుల తరబడి వీటిని శుభ్రం చేయక పోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై పంచాయతీ ఈఓ విశ్వనాథ్‌ను వివరణ కోరగా వెంటనే పారిశుధ్య పనులు చేపట్టి సమస్య పరిష్కరిస్తామన్నారు.

విద్యుత్ పొదుపు అందరి బాధ్యత


పీలేరు: ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ


కలికిరిలో ట్రాన్స్‌కో ఉద్యోగుల ర్యాలీ

పీలేరు రూరల్ : విద్యుత్ పొదుపు అందరి బాధ్యత అని ట్రాన్స్‌కో ఏఈ పురుషోత్తం అన్నారు. ఆదివారం పీలేరు పట్టణం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి ట్రాన్స్‌కో కార్యాలయం వరకు ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20 వరకు వినియోగదారులకు విద్యుత్ పొదుపుపై కళాజాతతో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంధన పొదుపు మనకు రక్షగా ఉంటుందని తెలిపారు. రోజుకో యూనిట్ పొదుపు చేయడం, అభివృద్ధికి మెట్టులాంటిదన్నారు. విద్యుత్ విలువైనది వృథా కాకుండా కాపాడుకుందామని తెలిపారు. కార్యక్రమంలో లైన్ ఇన్స్‌పెక్టర్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కలికిరి: విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని ట్రాన్స్‌కో ఉద్యోగులు ఆదివారం కలికిరిలో ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో విద్యుత్ పొదుపు ఆవశ్యతను తెలియచేస్తూ, విలువైన విద్యుత్ వృథా కాకుండా కాపాడుకోవాలని నినాదాలు చేశారు. ఇంటింటా విద్యుత్ పొదుపు ఊరూరా వెలుగులు నింపుతుందని, ఒక్కో ఇంట్లో రోజుకో యూనిట్ విద్యుత్ పొదుపు చేయాలని కోరారు.

తిరుమలకు భక్తుల పాదయాత్ర

బి.కొత్తకోట: మండలంలోని బీరంగి గ్రామానికి చెందిన భక్తులు ఆదివారం తిరుమలకు పాదయాత్ర ప్రారంభించారు. ప్రతిఏటా వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తులు పాదయాత్రగా వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన 80 మంది భక్తులు పాదయాత్ర చేపట్టారు. వెంకటేష్, రామ్మూర్తి, వెంకటప్ప, కేశవల పాదయాత్ర బృందం 23వ తేది తిరుమల చేరుకొని స్వామి దర్శనం అయ్యాక స్వగ్రామానికి తిరిగి చేరుకుంటారు.

హార్సిలీహిల్స్‌పై పర్యాటలకు సందడి

బి.కొత్తకోట: పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పై ఆదివారం పర్యాటకులు సందడి చేశారు. వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. గాలిబండ, వ్యూపాయింట్లు, మానస సరోవంలో బోటింగ్, అటవీ సముదాయంలో ప్రకృతి అందాలను తిలకించారు. రద్దీ అధికంగా ఉండటంతో రోడ్లు కిటకిటలాడాయి.

ఆరెమ్మ దేవతకు ప్రత్యేక పూజలు

తంబళ్లపల్లె: మండల కేంద్రంలోని సిద్దారెడ్డిగారిపల్లెలో వెలసిన నాయీ బ్రాహ్మణుల కులదేవత ఆరెమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది సుమారు 60 కుటుంబాల నాయీబ్రాహ్మణులు ఆరెమ్మకు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పూజారి రామ్మోహన్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పూజలు చేశారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహులు

మదనపల్లె సిటీ: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ స్టేట్ మదనపల్లె యూనిట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.టి.నరసింహులు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో అఖిల భారత విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ప్రతి నెలా పింఛన్ వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. విశ్రాంత ఉద్యోగి విజయలక్ష్మి అసోసియేషన్‌కు రూ.25వేలు విరాళంగా అందజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోఎస్‌టీఓ ఉమాశంకర్, ఎన్జీవో సంఘ అధ్యక్షులు నరసింహారెడ్డి, కార్యదర్శి రమణ, కార్యవర్గసభ్యులు రాధాకృష్ణ, భాషా, ప్రభాకర్‌రెడ్డి, అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం

పీలేరు : స్థానిక విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు వి. చంద్రయ్య మాట్లాడుతూ ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం కుటుంబ బాధ్యతలు పెరుగుతాయన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ ఎస్. బాషా, నిత్యానందరెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షఫీ, అసోసియేషన్ నాయకులు నరసింహారెడ్డి, కె.వి. నాయుడు, సీతారామయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డెమ్మ తల్లీ.. కరుణించమ్మా


సంతానం కోసం అమ్మవారి ఎదుటవరపడిన మహిళలు

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన రెడ్డెమ్మతల్లి ఆలయం ఆదివారం భక్త జన సందోహంతో కిటకిటలాడింది. ఈసందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఉదయాన్నే అమ్మవారికి నైవేద్యం సమర్పించి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సంతానం కోసం మహిళలు అమ్మవారి ఎదుట వరపడ్డారు. సంతానం కలిగిన భక్తులు అమ్మవారికి చీరె, సారెలతో మొక్కులు చెల్లించుకొన్నారు. పలువురు భక్తులు ఆలయం వద్ద అన్నదానం చేశారు. రాయలసీమ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొన్నారు.